# 21st Meeting of SCO Council of Heads of State in Dushanbe, Tajikistan

September 15, 2021

## తజికిస్థాన్‌లోని దుషాంబేలో ఎస్‌సీఓ కౌన్సిల్ దేశాధినేతల 21వ సమావేశం

సెప్టెంబర్ 15, 2021

1. షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) దేశాధినేతల 21వ సమావేశం 2021 సెప్టెంబర్ 17న హైబ్రిడ్ విధానంలో దుషాంబేలో జరగనుంది. ఈ సమావేశానికి తజికిస్థాన్ అధ్యక్షుడు గౌరవనీయ ఎమోమలీ రహ్మాన్ అధ్యక్షత వహిస్తారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారతీయ ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించడంతో పాటు వీడియో లింక్ ద్వారా సదస్సు ప్లీనరీ సెషన్‌లో ప్రసంగించనున్నారు. దుషాంబేలో భారత్ తరఫున విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ప్రాతినిధ్యం వహించనున్నారు.

2. ఎస్‌సీఓ సదస్సుకు ఎస్‌సీఓ సభ్య దేశాల నాయకులు, పరిశీలక దేశాలు, ఎస్‌సీఓ సెక్రటరీ జనరల్, ఎస్‌సీఓ ప్రాంతీయ ఉగ్రవాద నిరోధ వ్యవస్థ (ఆర్ఏటీఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తుర్క్‌మెనిస్థాన్ అధ్యక్షుడు అలాగే ఇతర ఆహ్వానిత అతిథులు హాజరు కానున్నారు.

3. హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న మొట్టమొదటి ఎస్‌సీఓ సదస్సు ఇది, అలాగే ఎస్‌సీఓ పూర్తి స్థాయి సభ్య దేశంగా ఇది భారత్ పాల్గొంటున్న నాలుగో సదస్సు కూడా కావడం గమనార్హం. ఈ ఏడాది సంస్థ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో ఈ సదస్సు ప్రాధాన్యం సంతరించుకుంది. సదస్సులో, గడిచిన రెండు దశాబ్దాలుగా సంస్థ చేపట్టిన కార్యకలాపాలను నాయకులు సమీక్షించే అవకాశం ఉంది అలాగే ప్రస్తుత పరిస్థితి మరియు భవిష్యత్తు సహకారానికి సంబంధించిన అంచనాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన నిర్దిష్ట అంశాలను కూడా వారు చర్చించే అవకాశం ఉంది.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 15, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.